చదువు

10

హైదరాబాద్

సోమవారం ఫిబ్రవరి 5, 2024

ఈనాడు

■ e-mail: edc@eenadu.in

రైలు బండిని నడుపుతారా!

దేశంలో రక్షణ రంగం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తోన్నది రైల్వేనే. రోజూ సుమారు 2.4 కోట్ల మంది భారతీయ రైల్వేలో ప్రయాణిస్తున్నారు. అలాగే రోజుకి దాదాపు 204 మిలియన్ టన్నుల సరకు రవాణా అవుతోంది. ఇందులో లోకో పైలట్(డ్రైవర్) సేవలే కీలకం. ఆసక్తి ఉన్నవారు అసిస్టెంట్ లోకో పైలట్‌గా విధులు నిర్వర్తించే అవకాశం ఇప్పుడొచ్చింది. మరి మీరు సిద్ధమేనా...

బుతకు బండికి కరెన్సీ నోట్లు ఎంత కీలకమో.. రైలు బండి కదలడానికి లోకో పైలట్ సేవలూ అంతే ప్రధానం. అందువల్లే రైల్వేలో ఎక్కువ నియామకాలు ఈ పోస్టులోనే ఉంటాయి. ఇలా అవకాశం వచ్చినవారు భద్రమైన ఉద్యోగంతోపాటు, ఆకర్షణీయ వేతనమూ అందుకోవచ్చు. పదో తరగతి తర్వాత నిర్దేశిత ట్రేడ్/బ్రాంచీల్లో.. ఐటీఐ లేదా డిప్లొమా లేదా బీఈ/బీటెక్ పూర్తిచేసుకున్నవారు అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులకు పోటీ పడొచ్చు. వివిధ పరీక్షల్లో చూపిన ప్రతిభతో నియామకాలుంటాయి. ఈ పోస్టుల్లో చేరినవారికి లెవెల్-2 మూల వేతనం రూ.19,900 దక్కుతుంది. దీనికి డీఏ, హెచ్ఆర్ఏ, టీఏ, ఇతర అలవెన్సులు ఉంటాయి. అంటే మొదటి నెల నుంచే వీరు సుమారు రూ.40,000 పొందవచ్చు.

ఎంపిక ఇలా..

ఫస్ట్ స్టేజ్ కంప్యూటర్ బేస్డ్ టెస్టు(సీబీటీ-1), సెకండ్ స్టేజ్ (సీబీటీ-2), కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్టు(సీబీఏటీ), ధ్రువపత్రాల పరిశీలన, వైద్యపరీక్షలతో అభ్యర్థులను ఉద్యోగానికి ఎంపిక చేస్తారు. సీబీటీ-1, సీబీటీ-2లను తెలుగులోనూ రాసుకోవచ్చు. దరఖాస్తు నింపేటప్పుడే ఏ మాధ్యమంలో రాయాలనుకుంటున్నారో తెలపాలి. సీబీఏటీ కేవలం ఇంగ్లిష్, హిందీల్లోనే ఉంటుంది. అభ్యర్థులు ఏదో ఒక ఆర్ఆర్‌బీలోని ఖాళీలకే దరఖాస్తు చేసుకోవాలి. అలాగే అందులోని జోన్లవారీ ప్రిఫరెన్సు ఎంచుకోవాలి.

ఫస్ట్ స్టేజ్ (సీబీటీ-1): ఇది సీబీటీ-2కు వడపోత పరీక్ష. ఇందులో సాధించిన మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు. పరీక్ష వ్యవధి ఒక గంట. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 75 ప్రశ్నలు వస్తాయి. తప్పు సమాధానానికి 1/3 మార్కు తగ్గిస్తారు. ఇందులో అర్హత సాధించడానికి యూఆర్, ఈడబ్ల్యూఎస్ 40, ఓబీసీ (ఎన్‌సీఎల్), ఎస్సీ 30, ఎస్టీలు 25 శాతం మార్కులు పొందాలి. ఇలా అర్హుల జాబితా నుంచి ఆ విభాగాల్లో ఉన్న ఖాళీలకు 15 రెట్ల సంఖ్యలో అభ్యర్థులను సీబీటీ-2కు ఎంపిక చేస్తారు.

సీబీటీ-2: ఇందులో రెండు విభాగాలుంటాయి. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు. మొత్తం 175 ప్రశ్నలు వస్తాయి. పార్ట్-ఏలో వంద ప్రశ్నలు. వ్యవధి గంటన్నర. పార్ట్-బీలో 75 ప్రశ్నలు. వ్యవధి గంట. పార్ట్ ఏ, బీల్లో ప్రతి తప్పు సమాధానానికీ 1/3 మార్కు తగ్గిస్తారు. పార్ట్-ఏలో అర్హత సాధించడానికి యూఆర్, ఈడబ్ల్యూఎస్‌లు 40, ఓబీసీ (ఎన్‌సీఎల్), ఎస్సీలు 30, ఎస్టీలు 25 శాతం మార్కులు పొందాలి. ఇలా అర్హత మార్కులు పొందినవారి పార్ట్-బీ సమాధానాలు మూల్యాంకనం చేస్తారు. ఇందులో అన్ని విభాగాల వారూ 35 శాతం మార్కులు సాధించడం తప్పనిసరి.

సిలబస్

సీబీటీ-1

మ్యాథమెటిక్స్: నంబర్ సిస్టమ్, బాడ్మాస్, డెసిమల్స్, భిన్నాలు, కసాగు, గసాభా, రేషియో అండ్ ప్రపోర్షన్, శాతాలు, కాలం-పని, కాలం-దూరం, బారువడ్డీ, చక్రవడ్డీ, లాభనష్టాలు, ఆల్జీబ్రా, చలనజ్యామితి, త్రికోణమితి, ప్రాథమిక సాంఖ్యకశాస్త్రం, వర్గ మూలాలు, వయసు లెక్కలు, క్యాలెండర్ అండ్ క్లాక్, పైప్స్ అండ్ సిస్టర్న్స్.

మెంటల్ ఎబిలిటీ: అనాలజీ, ఆల్ఫాబెటికల్ అండ్ నంబర్ సిరీస్, కోడింగ్ అండ్ డీకోడింగ్, మ్యాథమెటికల్ ఆపరేషన్స్, రిలేషనల్‌షిప్స్, సిలాజిజం, జంబ్లింగ్, వెన్ డయాగ్రం, డేటా ఇంటర్‌ప్రెటేషన్ అండ్ సఫిషియన్సీ, కన్‌క్లూజన్స్ అండ్ డెసిషన్ మేకింగ్, పోలికలు-భేదాలు, అనలిటికల్ రీజనింగ్, క్లాసిఫికేషన్, డైరెక్షన్లు, స్టేట్‌మెంట్-ఆర్గుమెంట్లు, అజెంప్షన్లు.

జనరల్ సైన్స్: ఫిజిక్స్, కెమిస్ట్రీ, లైఫ్ సైన్సెస్(బయాలజీ) పదో తరగతి స్థాయిలో ప్రశ్నలు వస్తాయి.

జనరల్ అవేర్‌నెస్: వర్తమాన వ్యవహారాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు, సంస్కృతి, వార్తల్లో వ్యక్తులు, ఆర్థికాంశాలు, రాజకీయాలు, ముఖ్య సంఘటనలు.. వీటి నుంచి ప్రశ్నలు ఉంటాయి.

సీబీటీ-2:

ఇందులో పార్ట్-ఎలో సీబీటీ-1లోని మ్యాథమెటిక్స్, మెంటల్ ఎబిలిటీ అంశాల్లోనే ప్రశ్నలుంటాయి. దీనికి అదనంగా బేసిక్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ నుంచి.. ఇంజినీరింగ్ డ్రాయింగ్, ప్రమాణాలు, కొలతలు, ద్రవ్యరాశి, సాంద్రత, పని శక్తి సామర్థ్యం, వేగం, ఉష్ణం, బేసిక్ ఎలక్ట్రిసిటీ, లీవర్స్ అండ్ సింపుల్ మెషీన్లు, ఆక్యుపేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్, పర్యావరణ విద్య, ఐటీ లిటరసీ అంశాల్లో ప్రశ్నలడుగుతారు.

పార్ట్-బీ: ఈ విభాగంలో ప్రశ్నలు పలు ట్రేడుల నుంచి వస్తాయి. అంటే ఇవి ఐటీఐ ట్రేడులు, డిప్లొమా/ఇంజినీరింగ్ బ్రాంచీల్లో ఉంటాయి. అన్ని విభాగాలవారూ పార్ట్-బీలో 35 శాతం మార్కులు పొందడం తప్పనిసరి. అలాగే ఈ విభాగంలోని మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు.

సీబీఏటీ:

సీబీటీ-2 పార్ట్-ఏలో అర్హత మార్కులు పొంది, పార్ట్-బీలోనూ అర్హత సాధిస్తే.. ఈ జాబితా నుంచి వారు సీబీటీ-2 పార్ట్-ఏలో పొందిన మార్కుల మెరిట్ ప్రకారం ఆ కేటగిరీల వారీ ఖాళీలకు 8 రెట్ల అభ్యర్థులను కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్టు(సీబీఏటీ)కి ఎంపిక చేస్తారు. ఈ పరీక్ష ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. రుణాత్మక మార్కులు లేవు. సీబీఏటీలో నిర్వహించే ప్రతి పరీక్షలోనూ అన్ని కేటగిరీలవారూ 42 మార్కులు పొందితేనే అర్హులుగా పరిగణిస్తారు.

తుది ఎంపికలో సీబీటీ-2 పార్ట్-ఏకు 70 శాతం, సీబీఏటీకి 30 శాతం వెయిటేజీ ఉంటుంది. ఇందులో నిలిచినవారికి ధ్రువపత్రాలు పరిశీలించి, ఉద్యోగానికి అవకాశమిస్తారు.

వివరాలు :

ఖాళీలు: దేశవ్యాప్తంగా 5696 ఉన్నాయి. వీటిలో సికింద్రాబాద్ జోన్ పరిధిలోని.. ఈస్ట్ కోస్టు రైల్వేలో 199, సౌత్ సెంట్రల్ రైల్వేలో 559 ఖాళీలు ఉన్నాయి.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఫిబ్రవరి 19.

ఫీజు: మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈబీసీలు, ట్రాన్స్‌జండర్లకు రూ.250. వీరు సీబీటీ-1కు హాజరైతే బ్యాంకు చార్జీలు మినహాయించి, మిగిలిన మొత్తాన్ని అకౌంట్‌కు జమచేస్తారు. మిగిలినవారు రూ.500 చెల్లించాలి. వీరు సీబీటీ-1కు హాజరైతే, బ్యాకు చార్జీలు మినహాయించి, రూ.400 అకౌంట్‌కు బదిలీ చేస్తారు. (పరీక్షకు హాజరుకానివారికి ఫీజు వెనక్కి రాదు)

అర్హత: నిర్దేశిత ట్రేడులు/ బ్రాంచీల్లో ఐటీఐ/ డిప్లొమా/ ఇంజినీరింగ్. ఏ-1 వైద్య ప్రమాణాలు అవసరం. వినికిడిలోపం, దృష్టిదోషం, వర్ణ అంధత్వం ఇవేవీ ఉండరాదు.

వయసు: గరిష్ఠ వయసు పరిమితిని 30 నుంచి 33 ఏళ్లకు పెంచారు. దీని ప్రకారం జులై 1, 2024 నాటికి 18 నుంచి 33 ఏళ్ల మధ్యలో ఉండాలి. జులై 2, 1991 - జులై 1, 2006 మధ్య జన్మించిన జనరల్ అభ్యర్థులు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో మినహాయింపు లభిస్తుంది.

పరీక్ష షెడ్యూల్: సీబీటీ-1 జూన్-ఆగస్టులోగా, సీబీటీ-2 సెప్టెంబరులో, సీబీఏటీ నవంబరులో, ధ్రువపత్రాల పరిశీలన నవంబరు/డిసెంబరులో ఉండొచ్చని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పోస్టుకు ఎంపికైనవారు జనవరి, 2025 నుంచి విధుల్లో చేరే అవకాశముంది.

వెబ్‌సైట్: https://www.recruitmentrrb.in/#/auth/landing

సన్నద్ధత:

- సిలబస్ వివరాలు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. వాటిని క్షుణ్నంగా పరిశీలించి, అందులోని అంశాలకే పరిమితమై, వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి.
- గతంలో నిర్వహించిన లోకో పైలట్ ప్రశ్నపత్రాలూ బాగా అధ్యయనం చేయాలి. వాటి ద్వారా పరీక్షపై అవగాహనకు రావచ్చు.
- ఈ పరీక్షలో విజయానికి జనరల్ అంశాల్లో ప్రావీణ్యానికే ప్రాధాన్యం. అందువల్ల సీబీటీ-2 పార్ట్-ఏలో మెరుగైన స్కోరు పొందినవారే విజేత కావడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది.
- ట్రేడు/బ్రాంచీలో అర్హత మార్కులు పొందితే సరిపోతుంది. అందువల్ల సీబీటీ-2లోని పార్ట్-బీపై ప్రత్యేక శ్రద్ధ అవసరం లేదు. చదువుకున్న విభాగాల్లో పట్టు ఉంటుంది కాబట్టి అర్హత మార్కులు పొందడం తేలికే. అలాగని అశ్రద్ధ పనికిరాదు.
- సీబీటీ-1, సీబీటీ-2లలో పార్ట్ ఏ సిలబస్ ఒకటే. రెండింటిలోనూ మ్యాథమెటిక్స్ విభాగం, మెంటల్ ఎబిలిటీ (జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్) ఉన్నాయి. అందువల్ల అభ్యర్థులు ఒకే సన్నద్ధతతో సీబీటీ-1, సీబీటీ-2కు సిద్ధం కావచ్చు. తుది ఎంపికలో సీబీటీ-2 పార్ట్-ఏ మార్కులే కీలకం కాబట్టి ఈ అంశాలపై అధిక శ్రద్ధ వహించాలి. సీబీటీ-1, సీబీటీ-2 ప్రశ్నల స్థాయిలో మాత్రం వ్యత్యాసం ఉంటుంది. సీబీటీ-1 వడపోత కోసం నిర్దేశించారు అందువల్ల ప్రాథమిక స్థాయిలో ప్రశ్నలడుగుతారు. సీబీటీ-2లో మాత్రం ఆ అంశాల్లో కఠినమైన ప్రశ్నలే ఉంటాయి. అభ్యర్థులు ముందు ప్రాథమికాంశాలపై బాగా దృష్టి సారించి, వీలైనన్ని కఠినమైన ప్రశ్నలూ సాధన చేయాలి.
- ముందుగా విభాగంలోని అంశాలవారీ, ఆ తర్వాత మొత్తం సిలబస్ ప్రకారం వీలైనన్ని మాదిరి ప్రశ్నపత్రాలు సాధన చేయాలి.
- రుణాత్మక మార్కులు ఉన్నందున తెలియని ప్రశ్నలు వదిలేయడమే మంచిది. అలాగే సమాధానం కోసం ఎక్కువ సమయం అవసరమయ్యేవాటిని చివరిలోనే ప్రయత్నించాలి.
- పరీక్షకు ముందు కనీసం పది మాక్ టెస్టులైనా రాయాలి. ఈ ఫలితాలు విశ్లేషించుకుని, తప్పులు జరుగుతోన్న అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అలాగే తర్వాతి పరీక్షలో తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలి. ఇలా చేయగలిగితేనే విజయానికి ఎక్కువ అవకాశాలుంటాయి.
- ఇప్పటికే ఆర్ఆర్‌బీ, బ్యాంకులు, ఎస్ఎస్‌సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారికి ఈ పరీక్ష కొంత సులువే. దాదాపు ఇవే అంశాలు వాటిలోనూ ఉండటమే ఇందుకు కారణం. తాజా అభ్యర్థులు సైతం ఉన్న సమయాన్ని ప్రణాళికతో సద్వినియోగం చేసుకుంటే విజయావకాశాలు దక్కుతాయి.

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఇంజినీర్ పోస్టులు

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్... తాత్కాలిక ప్రాతిపదికన ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. **ట్రైనీ ఇంజినీర్-I:** 08 పోస్టులు
2. **ప్రాజెక్టు ఇంజినీర్-I:** 14 పోస్టులు

అర్హత: బీఈ/బీటెక్ (ఎలక్ట్రానిక్స్/కంప్యూటర్ సైన్స్)తో పాటు పని అనుభవం
వయసు: ట్రైనీ ఇంజినీర్లకు 28 ఏళ్లు; ప్రాజెక్టు ఇంజినీర్లకు 32 ఏళ్లు.
వేతనం: ప్రాజెక్ట్ ఇంజినీర్‌కు రూ.40,000 - రూ.55,000. ట్రైనీ ఇంజినీర్‌కు రూ.30,000 - రూ.40,000.
దరఖాస్తు ఫీజు: ప్రాజెక్టు ఇంజినీర్‌కు రూ.472, ట్రైనీ ఇంజినీర్‌కు రూ.177. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు ఉంటుంది.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూలతో.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 12-02-2024.
వెబ్‌సైట్: https://bel-india.in/

బెల్, బెంగళూరులో 55 ఖాళీలు

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, బెంగళూరు తాత్కాలిక ప్రాతిపదికన ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. **ట్రైనీ ఇంజినీర్-I:** 33 పోస్టులు
2. **ప్రాజెక్టు ఇంజినీర్-I:** 22 పోస్టులు

అర్హత: సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్‌తో పాటు పని అనుభవం
వేతనం: ట్రైనీ ఇంజినీర్‌కు రూ.30,000 - రూ.40,000, ప్రాజెక్టు ఇంజినీర్‌కు రూ.40,000- రూ.55,000.
దరఖాస్తు ఫీజు: జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ట్రైనీ ఇంజినీర్‌లకు రూ.150; ప్రాజెక్ట్ ఇంజినీర్‌లకు రూ.400.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూతో.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను మేనేజర్ (హెచ్ఆర్), ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, జలహళ్లి పోస్టు, బెంగళూరు చిరునామాకు పంపాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14-02-2024.
వెబ్‌సైట్: https://bel-india.in/

పొగాకు పరిశోధన సంస్థలో..

సెంట్రల్ టొబాకో రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీటీఆర్ఐ), రాజమహేంద్రవరం.. వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

1. **యంగ్ ప్రొఫెషనల్-1:** 06 పోస్టులు
2. **యంగ్ ప్రొఫెషనల్-2:** 04 పోస్టులు
3. **ప్రాజెక్ట్ అసిస్టెంట్-1:** 01 పోస్టు

అర్హత: పోస్టును అనుసరించి ఏదైనా సైన్స్ డిగ్రీ. అగ్రికల్చర్/ లైఫ్ సైన్స్‌లో డిగ్రీ లేదా డిప్లొమా అగ్రికల్చర్, కంప్యూటర్ అప్లికేషన్ స్పెషలైజేషన్. బయోటెక్నాలజీ/ మాలిక్యూలర్ బయాలజీ/ జెనెటిక్స్/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్‌లో లేదా బోటనీ/లైఫ్ సైన్స్‌లో పీజీతో పాటు పని అనుభవం
జీతం: యంగ్ ప్రొఫెషనల్-1 పోస్టుకు రూ.30,000. యంగ్ ప్రొఫెషనల్-2 పోస్టుకు రూ.42,000. ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టుకు రూ.30,000.
వయసు: 45 ఏళ్లు మించరాదు.
ఎంపిక: షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు: ఉద్యోగ ప్రకటన పత్రికలో ప్రచురితమైన తేదీ నుంచి 10 రోజుల్లోగా ఈమెయిల్ లేదా పోస్టులో పంపాలి.
హార్డ్ కాపీలు పంపించాల్సిన చిరునామా: డైరెక్టర్, ఐసీఏఆర్-సీటీఆర్ఐ, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్
ఈమెయిల్: saoctri@gmail.com
ప్రకటన తేదీ: 01-02-2024.
వెబ్‌సైట్: https://ctri.icar.gov.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: ఫర్నాయ్ కెఫే
స్టైపెండ్: నెలకు రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 9
అర్హతలు: కేన్వా, డిజిటల్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, ఫొటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/909b40

మార్కెటింగ్
సంస్థ: వామో సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 12
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, మార్కెటింగ్, సేల్స్, సేల్స్ పిచ్ నైపుణ్యాలు
internshala.com/i/c1cb3b

స్టోర్ అవుట్ గేమ్స్
1. సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్
స్టైపెండ్: నెలకు రూ.15,000-25,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 8
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/33f2d6

2. గ్రాఫిక్ డిజైన్
స్టైపెండ్: నెలకు రూ.15,000-25,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 8
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో నైపుణ్యాలు
internshala.com/i/391b18

బిజినెస్ రిసెర్చ్
సంస్థ: క్వినింట్ టెక్‌సాఫ్ట్ ప్రయివేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 7
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-పవర్ పాయింట్, రైటింగ్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
internshala.com/i/0f82df

వెండర్ ఎంగేజ్‌మెంట్
సంస్థ: జీగ్లర్ ఏరోస్పేస్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 7
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎస్టిమేషన్ (ఎస్టిమేటింగ్), ఫైనాన్షియల్ లిటరసీ, మార్కెట్ అనాలిసిస్, మేథమెటిక్స్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్, సేల్స్ నైపుణ్యాలు
internshala.com/i/fc06bb

సీఈఓ అసిస్టెంట్
సంస్థ: ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 8
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/9e1eb4

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ - 501 512 edc@eenadu.in

నాల్కోలో కొలువులు

నవరత్న, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ (నాల్కో)లోని బొగ్గు గనుల విభాగం 42 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. జూనియర్ ఫోర్‌మెన్, ల్యాబొరేటరీ అసిస్టెంట్, నర్స్.. మొదలైన ఉద్యోగాలు ఉన్నాయి. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ప్రకటించిన పోస్టుల్లో.. వివిధ విభాగాలకు చెందిన జూనియర్ ఫోర్‌మెన్ పోస్టులకు అభ్యర్థులను రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు.

- ల్యాబొరేటరీ అసిస్టెంట్ గ్రేడ్-3, డ్రస్సర్ కమ్ ఫస్ట్ ఎయిడర్, నర్స్ గ్రేడ్-3 పోస్టులకు రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్ రెండూ నిర్వహిస్తారు.
- రాత పరీక్షకు 60 శాతం, ట్రేడ్ టెస్టుకు 40 శాతం వెయిటేజి ఉంటుంది.
- రాత, ట్రేడ్ పరీక్షల్లో చూపిన ప్రతిభ, వైద్య పరీక్షల అనంతరం అభ్యర్థులను తుది ఎంపిక చేస్తారు.

ఏ పోస్టులు ఎన్ని? ఎవరు అర్హులు?

జూనియర్ ఫోర్‌మెన్ (షార్ట్ ఫైర్ బ్లాస్టర్): 02. మైనింగ్/ మైనింగ్ ఇంజినీరింగ్ డిప్లొమా పాసవ్వాలి. సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి. వయసు 40 సంవత్సరాలు మించకూడదు.

ఓవర్‌మెన్/ మైన్స్: 18. మైనింగ్/ మైనింగ్ ఇంజినీరింగ్ డిప్లొమా పాసవ్వాలి. సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి. గరిష్ఠ వయసు 40 ఏళ్లు.

ఎలక్ట్రికల్: 05. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఫుల్‌టైమ్ రెగ్యులర్ డిప్లొమా పూర్తిచేయాలి. సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి. వయసు 40 ఏళ్లు మించకూడదు.

సర్వేయర్: 05. మైనింగ్/ మైనింగ్ ఇంజినీరింగ్/ తత్సమాన డిప్లొమా పాసవ్వాలి. సర్వేయర్స్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి. గరిష్ఠ వయసు 40 సంవత్సరాలు.

సివిల్: 02. సివిల్ ఇంజినీరింగ్ ఫుల్‌టైమ్ రెగ్యులర్ డిప్లొమా పూర్తిచేయాలి. వయసు 40 ఏళ్లు మించకూడదు.

ల్యాబొరేటరీ అసిస్టెంట్ గ్రేడ్-3: 2. కెమిస్ట్రీతో బీఎస్సీ (ఆనర్స్) పాసవ్వాలి. గరిష్ఠ వయసు 35 సంవత్సరాలు.

డ్రస్సర్ కమ్ ఫస్ట్ ఎయిడర్: 04. హెచ్ఎస్‌సీ పాసవడంతోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి. ఆసుపత్రి/ డిస్పెన్సరీలో రెండేళ్ల పని అనుభవం ఉండాలి. వయసు 35 ఏళ్లు మించకూడదు.

నర్స్ గ్రేడ్-3: 04. సైన్స్ సబ్జెక్టుతో 10+2 పాసవడంతోపాటు మూడేళ్ల జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ శిక్షణ పూర్తిచేయాలి. స్టేట్ నర్సింగ్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకోవాలి. గరిష్ఠ వయసు 35 సంవత్సరాలు.

- ల్యాబొరేటరీ అసిస్టెంట్, నర్స్ పోస్టులకు ఏడాది అనుభవం సరిపోతుంది. మిగతా అన్ని పోస్టులకూ రెండేళ్ల అనుభవం తప్పనిసరి.
- గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీలకు 10-15 ఏళ్ల సడలింపు ఉంటుంది. ఎక్స్-సర్వీస్‌మెన్‌కు ప్రభుత్వ తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా గరిష్ఠ వయసులో సడలింపు ఉంటుంది. నాల్కో సంస్థ ఉద్యోగులకు గరిష్ఠ వయసు లేదు.
- జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్/ నాల్కో కంపెనీ ఉద్యోగులకు ఫీజు లేదు.
- ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతనంతోపాటుగా.. సెలవులు, పెర్క్స్, నైట్ షిఫ్ట్ అలవెన్స్, కంపెనీ వసతి/ హెచ్ఆర్ఏ, జీఐఎస్, పీఎఫ్, గ్రాట్యుటీ.. మొదలైన సదుపాయాలన్నీ ఉంటాయి.

గమనించండి..

- అభ్యర్థులు ప్రస్తుతం వినియోగిస్తోన్న ఈమెయిల్ ఐడీని మాత్రమే దరఖాస్తులో రాయాలి. ఉద్యోగ సమాచారాన్ని దీనికే తెలియజేస్తారు. దీన్ని మరో ఏడాదిపాటు మార్చకూడదు.
- తాజా సమాచారం కోసం ఎప్పటికప్పుడు సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శిస్తుండాలి.
- ప్రభుత్వ/ పీఎస్‌యూల్లో పనిచేసే అభ్యర్థులు రాత పరీక్ష సమయంలో తప్పనిసరిగా 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్'ను సమర్పించాలి.
- రాత పరీక్షకు హాజరయ్యే ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రెండో తరగతి ప్రయాణ ఛార్జీలను చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 18.02.2024
డాక్యుమెంట్లు, హార్డ్‌కాపీ స్వీకరణకు చివరి తేదీ: 26.02.2024
వెబ్‌సైట్: http://www.nalcoindia.com/

డీఎస్సీకి అర్హత ఉంటుందా?

బీఈడీ రెండో సెమిస్టర్ రాసి.. ఫలితాల కోసం చూస్తున్నాను. మార్చిలో మూడో సెమిస్టర్ ఉంది. చివరి సంవత్సరం విద్యార్థులూ డీఎస్సీకి అర్హులని విన్నాను. నోటిఫికేషన్ వస్తే నాకు అర్హత ఉంటుందా? - వి.స్నేహ

■ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) నిబంధనల ప్రకారం- ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించాలంటే ఇంటర్/ డిగ్రీతో పాటు డీఈడీ/ బీఈడీ పూర్తి అయి ఉండాలి. అదనంగా టెట్/సీటెట్‌లో కూడా కచ్చితంగా ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఉపాధ్యాయ శిక్షణ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల అభ్యర్థనల మేరకు కొన్ని సందర్భాల్లో, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు డీఈడీ/ బీఈడీ చివరి సెమిస్టర్/ సంవత్సరం చదువుతున్నవారికి కూడా డీఎస్సీకి దరఖాస్తు చేయడానికి అవకాశం ఇస్తున్నాయి. కానీ, డీఎస్సీ ఫలితాలు విడుదలై, సర్టిఫికెట్ల పరిశీలన నాటికి డీఈడీ/ బీఈడీ ఫలితాలు వచ్చి ఉండాలి.

మీ విషయానికొస్తే.. ప్రస్తుతం బీఈడీ మూడో సెమిస్టర్‌లో ఉన్నారు. బీఈడీ పూర్తి అయి ఫలితాలు వచ్చేవరకు మరో సంవత్సరం పట్టొచ్చు. టెట్ రాయాలంటే మీరు బీఈడీ రెండో సంవత్సరంలో ఉండాలి. టెట్ నోటిఫికేషన్ వచ్చాక దానికి దరఖాస్తు చేసి అందులో ఉత్తీర్ణత సాధిస్తే, తర్వాత వచ్చే డీఎ